:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (27.02.2021)

01. పల్లవి : నీవు దేవుడవు నేనొక జీవుడ ।
ఈ విధి నిద్దరి కెంత అంతరువు ॥ ॥ నీవు ॥

02. చరణం : పొడమిన జగములు పుట్టెడి జగములు ।
గుడిగొనె మీ రోమ కూపముల ।
యెడయక నీ రూప మేమని ధ్యానింతు ।
అడరి మీ వాడ ననుటే గాక ॥ ॥ నీవు ॥

03. చరణం : మునుపటి బ్రహ్మలు ముందరి బ్రహ్మలు ।
మొనసి మీ నాభిని మొలచేరు ।
ఘనుడవు నిన్నేగతి నే దెలిసెద ।
అనువుగ మిము శరణనుటే గాక ॥ ॥ నీవు ॥

04. చరణం : సహజానందము సంసారానందము ।
ఇహము పరముగా నిచ్చేవు ।
అహిపతి శ్రీ వేంకటాదిప నీ కృప ।
మహిలో సేవించి మనుటే కాక ॥ ॥ నీవు ॥

- - -